'మా ఊరి వంట' ప్రారంభం

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర థియేటర్ పక్కన రాచర్ల మండలం, ఒద్దులవాగుపల్లె గ్రామానికి చెందిన అన్నపురెడ్డి వెంకటేశ్వరరెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ కనకదుర్గ హోటల్ మా ఊరి వంట నూతన ప్రారంభోత్సవ కార్యక్రమానికి గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, హోటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

గర్భిణీలు, చిన్నారులకు అన్నదానం

విశాలాంధ్ర-సింగరాయకొండ : కనుమళ్ళ గ్రామానికి చెందిన మెండా నారాయణ మూర్తి, జ్యోతిల కుమార్తె రియాన్సిక పుట్టినరోజు సందర్భంగా ఆదివారం శానంపూడి పంచాయతీ పరిధిలోని గిరిజన కాలనీలోని చిన్నారులకు గర్భిణీ స్త్రీలకు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు. సహకరించిన న్యాయ సేవా సహాయకులు పంతగాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలు పేదల మధ్య జరుపుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మోక్షజ్ఞ, సాత్విక్. నవ్య శ్రీ, చొప్పర శివరాం మరియు శానంపూడి యువత సాయి మదన్, ప్రదీప్ పాల్గొన్నారు.

ఆర్టీసీ డ్రైవర్‌కు ఉత్తమ అవార్డు

విశాలాంధ్ర-కంభం : కంభం నివాసి పఠాన్ మోహిద్దీన్ ఖాన్ గిద్దలూరు ఆర్టీసీ డిపోలో 31 సంవత్సరాల నుండి కంభం టూ వెలగలపాయ సర్వీస్ బస్ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఖాన్. సమయానికి ఉద్యోగ విధులు నిర్వహిస్తు తన ప్రాణాన్ని తన అరచేతిలో పెట్టుకొని తన ముఖ్య లక్ష్యంగా భావించి వృత్తి ధర్మాన్ని పాటిస్తూ, తన భార్యా బిడ్డలని సైతం వదలి రక్తంతో కూడిన అన్నం తింటూ ప్రయాణికులను తన వాళ్ళుగా భావించి సురక్షితంగా వాళ్ళ గమ్యస్థానాలకు చేరుస్తూ ఉంటాడు. ఒంగోలులో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా పఠాన్ మోహిద్దీన్ ఖాన్‌కు ఉత్తమ డ్రైవర్ ప్రశంస పత్రం అందజేశారు. పఠాన్ మోహిద్దీన్ ఖాన్ మాట్లాడుతూ నా శ్రమకు తగ్గ ఫలితం ఇది నేను ఎంతోమంది ప్రయాణికులను సురక్షితంగా వాళ్ళ గమ్యస్థానాలకు చేర్చడం వలన ఈ అవార్డు రావడం నాకు చాలా చాలా ఆనందంగా, సంతోషంగా ఉంది. గిద్దలూరు ఆర్టీసీ డిపో మేనేజర్ ఖాన్‌కు అభినందించి ఇలాంటి అవార్డులు ఎన్నో తీసుకోవాలన్నారు. తన సహచరులు, కంభం పట్టణ ప్రజలు కుటుంబ సభ్యులు ఆనంద వ్యక్తం చేశారు.

గృహ ప్రవేశ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ చంద్రశేఖర్

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ గ్రామంలో దారపనేని పెద్ద చెన్నయ్య సుబ్బమ్మ దంపతుల కుమారుడు దారపనేని కృష్ణ ధర్మపత్ని సునీత దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమంలో భాగంగా ఆదివారం సత్యనారాయణ స్వామి వ్రతంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని దారపనేని కృష్ణ సునీత దంపతులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. నూతన గృహంలోకి ప్రవేశించిన దారపనేని కృష్ణ కుటుంబానికి ఈ నూతన గ్రహం వలన అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు సిరిసంపదలు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని దారపనేని చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమార్తె శ్యామలమ్మ అల్లుడు పావులూరి కొండయ్య దంపతులు, నూతంగి నారాయణరావు, నూతంగి నరసింహారావు నూతంగి లక్ష్మీనారాయణ దారపనేని కృష్ణ, తిరివీధి ముకుందరావు తిరివీధి పెద్ద చెన్నయ్య, మేడసాని బ్రదర్స్ దారపనేని బ్రదర్స్ తిరివీధి బ్రదర్స్ నూతంగి బ్రదర్స్ గడ్డం బ్రదర్స్ బంధుమిత్రులు శ్రేయోభిలాషులు నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఘనంగా ఉరుసు ఉత్సవాలు

విశాలాంధ్ర-మార్కాపురం : మార్కాపురం మండలం రాయవరం గ్రామంలో శనివారం, ఆదివారం రెండు రోజుల పాటు ఉరుసు (జెండా పండుగ ఉత్సవాలు) ఘనంగా జరిగాయి. కుల మతాలకు, వర్గాలకు రహితంగా అందరూ భాగస్వాములై ఈ జెండా పండుగను జరుపుకోవడం ఈ గ్రామంలో అనేక శతాబ్దాల నుండి వస్తున్న ఆచారంగా చెప్పుకోవచ్చు. ఈ పండుగ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటి నుండి ఒక్కొక్క జెండాను చేత పట్టుకొని ఊరేగింపులో పాల్గొనడం కూడా ఆనవాయితీగా వస్తోంది. ఈ ఉత్సవాల సందర్భంగా శనివారం రాత్రి గ్రామంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో జెండా చెట్టును సందర్శించి మొక్కులు తీర్చుకున్నారు.

వెలిగొండ ప్రాజెక్టు ద్వారా నీరందిస్తాం

తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి

అధికారులతో సమీక్షిస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మరో నాలుగు నెలల్లో పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు ద్వారా నీరు అందిస్తామని, తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వై.వి సుబ్బారెడ్డి తెలిపారు. ఆదివారం మండలం లోని కొత్తూరు వద్ద గల పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ సొరంగా మార్గాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా వైపాలెం నియోజకవర్గం విచ్చేసిన తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి, డాక్టర్ ఆదిమూలపు సురేష్, మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు. నాగార్జునరెడ్డి, ఆదివారం సొరంగ మార్గాలను పరిశీలించారు. కొత్తూరు వద్ద ఇంజనీరింగ్ అధికారులతో సమీ క్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు పనులపై అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ పనితీరు ఎప్పుడు పూర్తి అవుతుంది, అనే దానిపై అధికారులతో చర్చించామని తెలిపారు. అనంతరం మొదటి రెండు సడన్గాలను పరిశీలిస్తూ విలేకరులతో మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం పురోగతిని సాధించామని తెలిపారు. మరో నాలుగు నెలల్లో రెండు సొరంగ మార్గాలు పూర్తి అవుతాయని, మొదటి సొరంగం పనులు పూర్తయ్యాయని, కానీ గత తెలుగు దేశం పార్టీ హయాంలో, ఏమి పని జరగలేదని, అధికారులకు వచ్చిన తర్వాత వెలుగొండ ప్రాజెక్టు పనులు పూర్తి చేశామని తెలియజేశారు. కానీ కరోనా కారణంగా సంవత్సరం పనులు ఆగిపోయాయని తెలిపారు. ఇప్పటికే సొరంగ పనులు పూర్త య్యాయని, రెండో సొరంగం నిర్మాణం రెండు ఆరు కిలోమీటర్లు ఉన్నదని, అది కూడా మరో నాలుగు నెలల్లో పూర్తవుతున్నారని తెలియజేశారు. మొదటి టన్నుల ద్వారా మరో నాలుగు నెలల్లో నీరు అందిస్తామని తెలియజేశారు. రిజర్వాయర్‌కు మొదటి సొరంగం ద్వారా, నీటిని అందజేస్తామని తెలియజేశారు. రెగ్యులేటర్ పనుల్లో , దాదాపు పూర్తి కావస్తున్నాయని తెలియజేశారు. రిజర్వాయర్ల నీళ్లు ఉన్నందున, కొంత సమయం పడుతుంది అని, రెగ్యులేటర్ త్వరలో పూర్తి అవుతుందని, రెగ్యులేటర్ పనులు త్వరలో పూర్తి అవుతాయని తెలియజేశారు, నిర్వాసితులకు, ఆర్అర్ ప్యాకేజీ, వారికి ఇచ్చేందుకు, నిర్వాసితులకు న్యాయం చేసేందుకు, కట్టుబడి ఉన్నామని తెలియజేశారు.

కనుక త్వరలోనే ప్రాజెక్టు పనులు పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజల కలల సహకారం చేస్తామని తెలియజేశారు. అనంతరం వెలుగొండ ప్రాజెక్ట్ అధికారులతో ప్రాజెక్టు గురించి అధికారులతో వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ అబుతాలిబ్, మెగా ప్రాజెక్టు మేనేజర్ రాంబాబు, ఆయన సంబంధిత అధికారులు, వైయస్సార్ సిపి నాయకులు, మండల కన్వీనర్ గంటా రమణారెడ్డి, గంట గురువారెడ్డి, మాజీ జెడ్పీటీసి అమ్మిరెడ్డి రామిరెడ్డి, గంటవారిపల్లి సర్పంచ్ య క్కంటి రమాదేవి, ఆమె భర్త వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ నెంబర్ డాక్టర్ కనకదుర్గ, మెగా ప్లాన్ ఇంజనీరు శీను పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కేపీ నివాసంలో తేనేటి విందు

- టీడీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి

విశాలాంధ్ర-మార్కాపురం : రాష్ట్ర వైసీపీ అగ్ర నాయకులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ఆదివారం ఉదయం ఎమ్మెల్యే కెపి నాగార్జునరెడ్డి నివాసానికి చేరుకున్నారు. ఎమ్మెల్యే కెపి ఏర్పాటు చేసిన తేనీటి విందులో వైవీ సుబ్బారెడ్డి పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే కెపి కొండారెడ్డితో వైవీ సుబ్బారెడ్డి మాట్లాడి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే కెపి నాగార్జునరెడ్డి కుటుంబ సభ్యులు వైవి సుబ్బారెడ్డిని శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ తేనీటి విందు కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ ఏ.సురేష్, రాష్ట్ర వైసీపీ సెక్రటరీ డాక్టర్ యమ్ షంషీర్ అలీభేగ్, రాష్ట్ర ఎంఎస్ఎంఇ కార్పొరేషన్ డైరెక్టర్ మేడా బద్రీనాథ్, మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాల మురళి క్రిష్ణ, వైసీపీ పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్‌కె ఇస్మాయిల్, ఎంపిపి పోరెడ్డి అరుణా చెంచిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గోలమారి శ్రీనివాసరెడ్డి, శ్రీ లక్ష్మీ చెన్న కేశవ స్వామివారి దేవస్థానం పాలక మండలి చైర్మన్ పెనుగొండ కేశవరావు, శ్రీశైలం దేవస్థానం పాలక మండలి సభ్యురాలు డాక్టర్ కనక దుర్గ, వైసీపీ పట్టణ ప్రధాన కార్యదర్శులు బొగ్గరపు శేషయ్య, పత్తి రవిచంద్ర, వైసీపీ నాయకులు గుంటక చెన్నారెడ్డి, గుంటక వెంకటరెడ్డి, యమ్ ఉత్తమ్, మున్సిపల్ కౌన్సిలర్స్ బుస్సెట్టి నాగేశ్వరరావు, దొడ్డా భాగ్యలక్ష్మి, టెంపుల్ ఇవో గోలమారి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భక్తుల కోలాహలం

విశాలాంధ్ర-తాళ్లూరు : ప్రకాశం జిల్లాలో ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన తాళ్లూరు మండలం తూర్పు గంగవరం పంచాయతీ పరిధిలో గల గుంటి గంగ క్షేత్రంలో ఆదివారం భక్తుల కోలాహలం నెలకొంది. ఉదయము నుండే ఆలయ పూజారిణి విజయలక్ష్మి, దేవాదాయ శాఖ వారు, దేవాలయ ట్రస్ట్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గుంటి గంగ మూలవిరాట్‌ను పట్టు వస్త్రాలతో, పూలమాలలతో, బంగారు, వెండి, ఆభరణాలతో అందంగా అలంకరించి పూజా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండి భక్తులు పాల్గొని నైవేద్యాలతో అమ్మవారి మొక్కులు తీర్చుకుంటూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దీంతో గుంటి గంగక్షేత్రంలో తిరుణాల వాతావరణం నెలకొంది. దేవాలయ ట్రస్ట్ కమిటీ చైర్మన్ కటకం శెట్టి శ్రీనివాసరావు దేవాలయంలోనే ఉండి భక్తులకు అందుతున్న సౌకర్యాలను పర్యవేక్షించారు. 364 దర్శనం టికెట్లు, 16 వాహన పూజలు జరిగాయని, భక్తులు అమ్మవారికి 7 చీరలు, 5336 రూపాయల విరాళాలు అందించారని, ఆదివారం ఒక్కరోజు 9266 రూపాయలు ఆదాయం లభించినట్లు దేవాదాయ శాఖ రికార్డ్ అసిస్టెంట్ కె శ్రీనివాసరావు తెలిపారు.

పొగిడే వాళ్ళకంటే విమర్శించే వాళ్లే దేవుళ్లు

- 50 వేల మెజార్టీతో మళ్లీ ఎమ్మెల్యేగా గెలుస్తా
- ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్

విశాలాంధ్ర-కనిగిరి : పొగిడే వాళ్ళ కంటే విమర్శించే వాళ్ళు దేవుళ్ళని, విమర్శించే వాళ్లను ఎప్పుడు అభినందిస్తానని, 2024 అసెంబ్లీ ఎన్నికల్లో కనిగిరి నియోజకవర్గంలో 50 వేల మెజార్టీతో గెలుస్తానని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలు చేసే సంక్షేమ పథకాలు వైసీపీ ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలందరూ బ్రహ్మరథం పడుతున్నారని ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ అన్నారు. ఆదివారం కనిగిరి బాలుర ఉన్నత పాఠశాలలో కనిగిరి అర్బన్, రూరల్ గృహ సారథులు, వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు వర్క్ షాప్ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బుర్రామధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ గృహ సారథులు, వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు సోదర భావంతో ఐక్యమత్యంతో పని చేయాలన్నారు. వైసిపి ప్రభుత్వం పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అర్హతే ప్రామాణికంగా అమలు చేస్తుందని అన్నారు. టిడిపి నాయకులు వైసీపీ ప్రభుత్వం పై గుడి, బడి, టీ కొట్ల దగ్గర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యేపై బురద చల్లుతున్నారన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాలను ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. టిడిపి హయంలో గ్రామస్థాయిలో జన్మభూమి కమిటీ, మండల నాయకులు, జిల్లా నాయకులు, యువ నాయకులు, రాష్ట్ర నాయకులు వరకు రాష్ట్రాన్ని దోచుకున్నారని ఎద్దేవా చేశారు. కనిగిరి నియోజకవర్గంలో వైసిపి పాలకులు అవినీతికి తావు లేకుండా పాలన చేస్తున్నారని వారిని అభినందించారు. టిడిపి నాయకుల పైన తాను ఎప్పుడు కక్ష సాధింపు చర్యలకు పాల్పడలేదని.. బతుకు బతకనివ్వు అనే నినాదంతో అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలి అనే నినాదంతో అందరినీ సమభవనతో చూశానన్నారు. కనిగిరి నియోజకవర్గంలో 2024లో జరిగే ఎన్నికల్లో వైసీపీ గెలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసి మడతల కస్తూరిరెడ్డి, వైస్ చైర్మన్లు మాణిక్యరావు, పులి శాంతి, రంగనాయకులరెడ్డి, పెరుగు మురళీకృష్ణ, సంఘ సుబ్బారెడ్డి, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచ్లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

దివ్యాంగుడి కుటుంబానికి స్వచ్ఛంద సేవ సంస్థ ఆర్థికసాయం

విశాలాంధ్ర-గిద్దలూరుకు : చెందిన ఫాతిమా స్వచ్ఛంద సేవా సంస్థ గిద్దలూరు మండలం పొదలకుంట గ్రామంకు చెందిన బిసి యాదవ సమాజకవర్గానికి చెందిన దామెర్ల మునెమ్మ నిరుపేదరాలు. ఆమెకు ముగ్గురు పిల్లలు, భర్త రంగయ్య అనారోగ్యంతో పిల్లలు చిన్నప్పుడే చనిపోయారు. పెద్దవాడు రంగయ్య మానసిక వికలాంగుడు 20 సంవత్సరాల నుంచి మంచానికి పరిమితమైన ఉన్నాడు. ఇతనికి వేలిముద్రలు పడటం లేదని ప్రభుత్వం నుంచి వికలాంగుల పింఛన్ రావడం లేదు. మునెమ్మ కూలి పని చేసుకుంటూ టీ కొట్టు పెట్టుకొని జీవిస్తుంది. కుటుంబం గడవడం కష్టముగా ఉన్నది అని ఫాతిమా సేవా సంస్థను సహాయం చేయవలసిందిగా కోరారు. ఫాతిమా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు నంద్యాల ఖాశిం వలి (టీచర్) ఫాతిమా స్వచ్ఛంద సేవ సంస్థ సభ్యులు తక్షణమే స్పందించి 2,000వేల రూపాయలు నగదు, రెండు చీరలు, బట్టలు, 50 కేజీల బియ్యం దివ్యాంగ బాధిత కుటుంబానికి ఇంటికి వెళ్లి స్వయంగా అందించారు. ఈసందర్భంగా సంస్థ అధ్యక్షులు ఖాసీంవలి మాట్లాడుతూ మానసిక వికలాంగ అబ్బాయికి గవర్నమెంట్ పెన్షన్ వచ్చే ఆరు నెలల వరకు ప్రతి నెల 2000 రూపాయలు (మొత్తం 12000)ఆర్థిక సహాయం చేస్తామని చెప్పారు. అలాగే అనాథలకు, పేదవారికి ఫాతిమా స్వచ్ఛంద సేవ సంస్థ నిరంతరం సేవ చేయడానికి ముందుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ సభ్యులు నంద్యాల ఖాసింబి, దండు హుస్సేనయ్య, కె ఉస్సెన్, యన్ బాబా వలి, దూదేకుల దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

కేటీసీ స్టడీ సర్కిల్‌లో సచివాలయ ఉద్యోగాలపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి పట్టణంలోని స్థానిక కెటిసి స్టడీ సర్కిల్‌లో ఆదివారం నిరుద్యోగ అభ్యర్థులకు సచివాలయ ఉద్యోగాల అవగాహన సదస్సు కేటిసి పాపారాయుడు ఆధ్వర్యంలో ఈ సందర్భంగా వెటర్నరీ అసిస్టెంట్ ఉద్యోగాలకు సీనియర్ డాక్టర్ పేరయ్య నిరుద్యోగులకు అవగాహన కల్పించారు. మిగతా సచివాలయ ఉద్యోగాలకు రమణయ్య, పాపారాయుడు సచివాలయ సిబ్బంది మరియు కెటిసి వారి అధ్యాపక బృందంచే ఉచిత అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రమణయ్య, ఏఎల్ఎన్ఎం ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, యస్ఎంసీ చైర్మన్ బాల చెన్నారావు, ఇంగ్లీష్ మల్లికార్జున, గయాజ్ మరియు ప్రత్యేక అతిధులుగా సచివాలయ సిబ్బంది సురేష్ బాబు, రాం గోపాల్, స్వప్న, నాగార్జున, శ్రావణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని ఉప్పుగుండూరు మాజీసర్పంచ్ గోగినేని న్యాషాభక్తరాజు (భక్తయ్య) 39వ వర్ధంతి సందర్భంగా కిమ్స్ వైద్యశాల సహకారంతో భక్తయ్య విజ్ఞానకేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్యశిభిరానికీ విశేష స్పందన వచ్చింది. ఈ శిభారాన్ని గ్రామ సర్పంచ్ దేవరకొండ జయమ్మ ప్రారంభించారు. ఈ శిబిరంలో కళ్ళు గుండె, కీళ్ళునొప్పులు జనరల్ వ్యాదులు సంబందించి పరిక్షలతో పాటు ఇసిజి బీపి షుగర్ పరిక్షలు 250 మందికి నిర్వహించి మందులు పంపిణీ చేసారు. భక్తయ్యను నేటియువత స్ఫూర్తిగా తీసుకోవాలని కొనియాడారు. న్యాసభక్తరాజు (భక్తయ్య) పేరున భవణ నిర్మాణ ఉప్పుగుండూరు మాజీ సర్పంచ్ గోగినేని న్యాషాభక్తరాజు 39వ వర్ధంతి సందర్భంగా ఆయన పేరున భక్తయ్యవిజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్మించ తలపెట్టిన భవనం ప్రారంభ పనులను పట్టబద్రుల ఎంఎల్‌సి కెఎస్ లక్ష్మణరావు శనివారం ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో సొసైటి చైర్మన్ ఉప్పుగుండూరి శ్రీనివాసప్రసాదు, ఎంపిటిసి మున్నంగి వెంకట్రావు, మాదాసు నాగేశ్వరావు, గోగినేని ఆంజనేయులు, పేరాల చెన్నకేశవులు, కొంజేటి వెంకట సురేష్ బాబు, దివి శ్రీదర్ గుమ్మడి వెంకటేశ్వర్లు, మాదాసు రాంబాబు, మక్కెన బాబురావు, టి శ్రీకాంత్, జి బసవపున్నయ్య, యు వెంకటేశ్వర్లు, కె సుబ్బారావు, ఎస్ రామారావు, గుమ్మడి బాబురావు, వేల్పూరి లక్ష్మయ్య, భక్తయ్య అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్రతో వైసీపీ ప్రభుత్వంలో వణుకు

గిద్దలూరు టీడీపీ ఇన్‌చార్జ్ ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నారా లోకేష్ చేస్తున్న పాదయాత్రను వైసీపీ ప్రభుత్వం అడ్డుకోవటాన్ని తీవ్రంగా ఖండించారు. లోకేష్ 100 కిలోమీటర్లు పాదయాత్ర చేస్తేనే ఈ వైసీపీ ప్రభుత్వంలో వణుకు మొదలైందని, పాదయాత్రకు వస్తున్న జనాధారణను చూసి ఓర్చుకోలేని జగన్‌రెడ్డి ప్రభుత్వం పాదయాత్రకు అడుగు అడుగున అడ్డంకులు సృష్టిస్తుందని ఆయన దుయ్యబట్టారు. నిన్నటికి నిన్న పూతలపాడు నియోజకవర్గంలో కరెంటు తీసివేయటం, వాహనాలను సీజ్ చేయటం,రోడ్డు పై మైకు పెట్టరాదు అంటూ బహిరంగ సభను అడ్డుకొని పోలీసులు అనేక ఇబ్బందులకు గురి చేశారని, యువగళం వాలంటీర్ పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని, వైసీపీ ప్రభుత్వం పోలీసులను అడ్డు పెట్టుకొని రాజ్యాంగ వ్యతిరేఖ విధానాలను అవలంబిస్తూ ప్రజాస్వామ్య బద్ధంగా జరిగే పాదయాత్రలో అలజడి సృష్టిస్తుందని, ఈ జగన్‌రెడ్డి ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించిన యువగళం పాదయాత్ర కొనసాగుతుందన్నారు. నాడు తెలుగుదేశం హయాంలో జగన్ పాదయాత్రకు అడ్డంకులు సృష్టించి ఉంటే జగన్‌రెడ్డి పాదయాత్ర చేసేవాడా అని ప్రశ్నించారు. దేశంలో ఎంతో మంది ప్రజాస్వామ్య పద్ధతిలో పాదయాత్రలు చేస్తున్నారని, మన రాష్ట్రంలో మాత్రం వైసీపీ పాలకులు ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నా రన్నారు. రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమే అని ఈ రోజు అడ్డంకులు సృష్టించి ఇబ్బందులు పెట్టిన వారందరూ భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.ఈ వైసీపీ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించిన యువగళం పాదయాత్ర ముందుకు కొనసాగుతుందని, రాష్ట్రంలో అన్నీ వర్గాల ప్రజల మద్దతుతో కొనసాగుతున్న యువగళం పాదయాత్రకు అడ్డంకులు సృష్టించాలని చూస్తే టీడీపీ శ్రేణులు, రాష్ట్ర ప్రజలు వైసీపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెపుతారని, లోకేష్ పాదయాత్రతో వైసీపీ ప్రభుత్వ పునాదులు కూలిపోవటం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, పార్లమెంట్ అధికార ప్రతినిధి షేక్ మహబూబ్ బాషా, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు 2వ వార్డు కౌన్సిలర్ బూనబోయిన చంద్రశేఖర్ యాదవ్,తెలుగు యువత పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి బోయిలపల్లి కిషోర్, కొమరోలు మండల అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు,టీడీపీ సీనియర్ నాయకులు గుంటిక చిన్న కొండయ్య యాదవ్,కాపు నాయకులు ఎలిశెట్టి వెంకటప్ప, మోడీగారి కృష్ణ, ఐటీడీపి రాష్ట్ర కార్యదర్శి దూదేకుల దస్తగిరి, రాష్ట వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి గర్రె సాయినాథ్, నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ ఇంచార్జ్ రామిరెడ్డి సురేష్‌రెడ్డి, రాచర్ల మండల క్లస్టర్ ఇంచార్జ్ మూల వెంకట్రామిరెడ్డి, గిద్దలూరు నియోజకవర్గ టీ.యన్.ఎస్.ఎఫ్ అధ్యక్షులు బొర్రా రాఘవేంద్ర యాదవ్, రాచర్ల మండల తెలుగుయువత అధ్యక్షులు సొంటం కళ్యాణ్‌రెడ్డి, కొంగలవీడు గ్రామ పార్టీ అధ్యక్షులు గోళ్ళ విష్ణువర్ధన్ యాదవ్, మేకల తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఎడ్ల పోటీలు



విశాలాంధ్ర-పెద్దారవీడు : పెద్దారవీడు గ్రామంలో వెలసిన శ్రీ దుర్గా సమేత బోగేశ్వరస్వామి దేవస్థానం ప్రథమ వార్షికోత్సవము సందర్భంగా ఆదివారం ఎడ్ల పోటీ నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రకాశం జిల్లా కురిచేడు మండలం కాటంవారిపల్లె గ్రామానికి చెందిన కాటం పెద్దిరెడ్డి ఎడ్ల జత 5301.5 అడుగులు లాగి ప్రథమ బహుమతి రూ.50 వేలను కైవసం చేసుకున్నాయి. ఈ బహుమతిని అల్లు శివ రామకృష్ణారెడ్డి, గొట్టం నాగార్జునరెడ్డిలు అందజేశారు. ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం బురుజుపల్లెకు చెందిన యర్రమల శోహిత్‌రెడ్డి ఎడ్ల జత 4818.6 అడుగులు లాగి ద్వితీయ బహుమతి రూ.40 వేలను కైవసం చేసుకున్నాయి. ఈ బహుమతిని దుర్గా సమేత బోగేశ్వరస్వామి దేవస్థానం వారు అందజేశారు. నంద్యాల జిల్లా గోసపాడు మండలం జిల్లెల గ్రామానికి చెందిన గొటికె రవితేజరెడ్డి ఎడ్లజత 4750 అడుగులు లాగి తృతీయ బహుమతి రూ.30 వేలను కైవసం చేసుకున్నాయి. ఈ బహుమతిని కీ.శే.గొట్టం హరిక్రిష్ణారెడ్డి, కీ.శే అల్లు నాగార్జునరెడ్డిల జ్ఞాపకార్థంగా వారి మిత్ర బృందం అందజేశారు. ప్రకాశం జిల్లా కంభం మండలం దర్గా గ్రామానికి చెందిన మేకల రాజు ఎడ్ల జత 4550.4 అడుగుల లాగి చతుర్థ బహుమతి రూ.20 వేలను కైవసం చేసుకున్నాయి. ఈ బహుమతిని అల్లు సుబ్బరాయుడు, పిచ్చిరెడ్డి శ్రీనివాసరెడ్డిల అందజేశారు. ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం మండలం వీరాయపల్లి గ్రామానికి చెందిన దూదేకుల నజీర్‌బాష ఎడ్ల జత 4404.3 అడుగులు లాగి పంచమ బహుమతి రూ.15 వేలను కైవసం చేసుకున్నారు. ఈ బహుమతిని గొట్టం ఆవులరెడ్డి, తిరుమలరెడ్డి మల్లికార్జునరెడ్డిలు అందజేశారు. వైయస్ఆర్ కడప జిల్లా కలసపాడు మండలం కలసపాడు గ్రామానికి చెందిన దినబేటి వెంకటరెడ్డి ఎడ్ల జత 4153.3 అడుగులు లాగి 6వ బహుమతి రూ. 10వేలను కైవసం చేసుకున్నారు. ఈ బహుమతిని గొట్టం వెంకటరఘురామిరెడ్డి అందజేశారు. ప్రకాశం జిల్లా దర్శి మండలం దర్శి గ్రామానికి చెందిన ఆగానుపెంట రాజశేఖర్‌రెడ్డి ఎడ్ల జత 4041.9 అడుగులు లాగి 7వ బహుమతి రూ.8వేలను కైవసం చేసుకున్నాయి. ఈ బహుమతిని పట్టి రంగారెడ్డి అందజేశారు. వైయస్ఆర్ కడప జిల్లా కాశీనాయన మండలం కోడిగుండ్లపాడు గ్రామానికి చెందిన లక్కిరెడ్డి అమరనాథరెడ్డి ఎడ్లజత 4002.8 అడుగులు లాగి 8వ బహుమతి రూ.5వేలను కైవసం చేసుకున్నాయి. ఈ బహుమతిని దూదేకుల లతీఫ్ కుమారుడు వలి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ వద్ద కోలాటాలు, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.

రాష్ట్ర రెడ్డి సంఘం కార్యవర్గ సభ్యుడిగా భీమిరెడ్డి

విశాలాంధ్ర-తాళ్లూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెడ్డి సంఘం కార్యవర్గ సభ్యులుగా తూర్పు గంగవరం గ్రామానికి చెందిన భీమిరెడ్డి నాగమల్లేశ్వర్‌రెడ్డి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శుల నుండి నియామక పత్రం పొందారు. గుంటూరులో జరిగిన రెడ్డి సంఘం కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర రెడ్డి సంఘం అధ్యక్షులు కసిరెడ్డి శివారెడ్డి, గౌరవ అధ్యక్షులు గంగులకుంట నరేష్ కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తమ్మినేని గోపాల్ రెడ్డి చేతుల మీదుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించబడినట్లు భీమిరెడ్డి నాగమల్లేశ్వర్ రెడ్డి నియామక పత్రం పొందారు.రెడ్డి సంఘం అభివృద్ధికి, బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని నాగమల్లేశ్వరరెడ్డి అన్నారు. తదుపరి రెడ్డి సంఘం ప్రధాన నాయకులు భీమిరెడ్డి నాగమల్లేశ్వర్‌రెడ్డిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం అధికార ప్రతినిధి బత్తుల బాలిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పురిణి శ్రీనివాసరెడ్డి, మహిళా నాయకులు పి సుశీల రెడ్డి, శ్రీరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పీడీఎఫ్ ఎమ్మెల్సీ ప్రచార కరపత్రాల ఆవిష్కరణ

విశాలాంధ్ర-దొనకొండ: పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డికి చెందిన ప్రచార కరపత్రాలను సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు తాండవ రంగారావు, మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య ఆధ్వర్యంలో ఆదివారం ఆవిష్కరించారు. రాయన కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన మండల సమావేశంలో రంగారావు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల హక్కుల కోసం మీగడ వెంకటేశ్వరరెడ్డి నిరంతరం పోరాడుతున్నారని, దాచూరి రామిరెడ్డి, విఠపు బాల సుబ్రమణ్యం, కె.నాగేశ్వర్ పర్యవేక్షణలో నడుస్తూ, కనిగిరి మండలంలో పుట్టి జిల్లాలో అనేక చోట్ల ఉపాధ్యాయునిగా పని చేసి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. చదువుకునే వయస్సు నుంచే ఉద్యమాలలో పని చేసిన అనుభవం ఉన్న ఆయనను గెలిపించు కునేలా సీఐటీయు కార్యకర్తలందరూ ప్రచారం చేయాలని కోరారు. అంజయ్య మాట్లాడుతూ డబ్బు, ఇతర తాయిలాలకు మేధావులు లొంగరనే విషయాన్ని గతంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లు పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించి నిరూపించినట్లు తెలిపారు. సమావేశంలో సీఐటీయు నాయకులు కుందుర్తి అనిల్, కె.కిరణ్, ఆర్.కోటేశ్వరరావు, శ్రీకాంత్, దాసు, ప్రభాకర్ తదితరులున్నారు.

భావితరాలకు స్ఫూర్తి సృజన సాహితీ వైభవం

విశాలాంధ్ర-అద్దంకి : భావితరాలకు స్ఫూర్తిగా అక్షరబద్ధం చేయడంలో సృజన సాహితీ వైభవం గ్రంధ రచయిత పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి కృతకృత్యులైనారని విశ్రాంత ఆర్జెడి యూ.దేవపాలన అన్నారు. ఆదివారం స్థానిక రామసుశీల నిలయం నందు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి రచించిన సృజన సాహితీ వైభవం గ్రంధ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. గ్రంధాన్ని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత ఇప్పగుంట మల్లిఖార్జునరావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సృజన సాహితీ వేత్తలు ఇలపావులూరి శాయి, కె,అనిల్‌కుమారసూరి, లక్కరాజు చంద్రశేఖర్, జ్యోతి చంద్రమౌళి పాల్గొన్నారు.

లూయిస్ బ్రెయిలీ జయంతి

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు కర్నూలు రోడ్డులో ఉన్న గుడ్ న్యూస్ అందుల పాఠశాల నందు ఎస్ఎంఎస్ ఫుడ్స్ అధినేత స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మహబూబ్ అధ్వర్యంలో లూయిస్ బ్రెయిలీ 214వ జయంతి ఉత్సవాల సందర్భంగా అందులకు సర్టిఫికెట్స్ భద్రపరచు ఫైల్స్. ఫ్రూట్స్ మాంసాహారంతో కూడిన భోజనం ఏర్పాటు చేశారు. మహబూబ్ మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ లిపి కనిపెట్టి అందుల చదువులలో ఉన్నత స్థితికి ఎదుగుటకు తోడ్పాటు ఇచ్చారు అన్నారు. ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ మీ అందుల పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉన్న చదువులకు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ అల్లాబక్షు, మానవ హక్కుల సంఘం జిల్లా నాయకులు సయ్యద్ మున్నా, స్వర్ణమోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలి

విశాలాంధ్ర - నిజాంపట్నం : జగనన్న కాలనీలో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 6న బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన ధర్నాలో లబ్దిదారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పి. నాగాంజనేయులు, రేపల్లె ఏరియా కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీలు పిలుపునిచ్చారు.

అవినీతి మత్తు వదలదా..?

- కిరాణా ఎరువులు షాపుల్లో అధిక మోసాలు
- ఫిర్యాదులు చేసినా పట్టించుకోని అధికారులు
- తూతూ మంత్రంగా తనిఖీలు
- తనిఖీకి వస్తున్నారంటే ముందస్తు సమాచారం

విశాలాంధ్ర-పీసీపల్లి : నిద్రమత్తులో తూనికలు కొలతల శాఖ ఉంది. తూతూమంత్రంగా తనిఖీలు చేసి చేతులు దులుపు కుంటున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ శాఖలో తనిఖీలు కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా వ్యవహారం ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. కొంతమంది వ్యాపారులు తూనికల కొలతల శాఖ అధికారుల సహాయంతో చేసే మోసాలకు అడ్డువదుపు లేకుండా పోతుంది. దీనిపై వినియోగదారులు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా మామూళ్ల మహిమ వల్ల పట్టించుకోవటంలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈశాఖలో ఉన్న అవినీతి మరో శాఖలో లేదంటే అతిశయోక్తి కాదు చడి సప్పుడు కాకుండా వ్యవహారం సక్కగా సాగిపోతుంది తూనికలు కొలతలలో ఉన్న ప్రతి వస్తువు ఈ శాఖ పరిధిలోకి వస్తుంది. కూరగాయలు కిరాణా షాపులలో ఎరువులు దుకాణాలు పెద్దపెద్ద గోదాములు బంగారం షాపులు, ఫ్యాక్టరీల వరకు తూనికల కొలతల శాఖ కిందకి వస్తాయి ప్రజలు నిత్యం సరుకుల నుండి వివిధ అవసరాలకు ఉపయోగపడే వస్తువులన్నీ తూనికలు కొలతల్లోనే కొనుగోలు చేస్తుంటారు వినియోగదారులకు సరైన న్యాయం జరగాలన్నదే లీగల్ మెట్రాలజీ చట్టం లక్ష్యం. దీంతో తూకం రాళ్లకు సీలు వేయడం ఎలక్ట్రానిక్ మిషన్లను తనిఖీలు చేయడం వంటి విధులు ఈ శాఖ అధికారులు నిర్వహిస్తుంటారు. ప్రతి ఏటా తూనికలో కొలతలకు సంబంధించిన పరికరాలు వస్తువులు కాటాలు తదితర వాటిని తనిఖీలు చేసి వెరిఫికేషన్ సర్టిఫికెట్ ఇస్తారు. దీనికి ప్రభుత్వం చలానా రూపంలో నిర్ణీత ఫీజు చెల్లించాల్సి ఉంటుంది ఎక్కడా మోసాలు జరగకుండా చూడటం ఈ శాఖ లక్ష్యం డిప్యూటీ కంట్రోలర్ అసిస్టెంట్ కంట్రోలర్ జిల్లా వ్యాప్తంగా వీరికింద మరి కొంతమంది ఇన్స్పెక్టర్లు విధులు నిర్వహిస్తుంటారు కానీ ఎక్కడ తనిఖీలు నిర్వహించిన దాఖలాలు మచ్చుకైనా కూడా కనిపించవు. మండలంలో కొంతమంది అక్రమ వ్యాపారులు భారీ ఎత్తున కొలతలలో మోసాలకు పాల్పడుతున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారు. తూనికలు కొలతలు శాఖ అధికారులు తరచూ దాడులు నిర్వహించాల్సిఉండగా అమావాస్యకు పున్నమికి అడపాదడపా తనిఖీలు నిర్వహిస్తూ మామా అనిపిస్తున్నారు.

తూనికలు కొలతల శాఖ అధికారులు పలానా ప్రాంతానికి దాడులు నిర్వహించేందుకు వెళుతున్నారంటే ముందస్తు సమాచారం వ్యాపారస్తులకు ఈ శాఖ అధికారులే ఇస్తుండడంతో వ్యాపారస్తులు షాపులను మూసివేసి పక్కకు వెళ్ళిపోతున్నారు. తూనికల కొలతల శాఖ అధికారులు వెళ్లిన తర్వాత యదేచ్ఛగా కొలతలలో తేడా చేస్తూ వ్యాపారాలు సాగిస్తూ సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఎరువులు కంపెనీల ప్యాకేజీలు నిరీ?త ప్రమాణాల పాటించి రవాణా చేస్తుంటారు ఈ ప్యాకింగ్ తూకం తక్కువ వచ్చే పరిస్థితి ఉండదు ఎక్కడ ఏలోపం ఉందో తెలియదు కానీ కొన్నిచోట్ల ఒక్కో బస్తాలో ఎరువులు తూకం తగ్గి వస్తున్నాయి దీంతో రైతులు సదరు షాపు యజమాని దగ్గరికి వెళ్లి ప్రశ్నిస్తే ఇది కంపెనీ ప్యాకింగ్ అంటూ తిప్పి పంపిస్తున్నారు. ఇలా ఒక్క ఎరువులు విషయంలోనే కాదు అన్ని నిత్యవసర వస్తువుల విషయంలో తూనికలలో తేడాలు ఉంటున్నాయి కిరాణా షాపులు మాంసం దుకాణాలలో కొనుగోలు చేసి బయట తూకం వేస్తే ఒక్కో కిలోకి 100 నుండి 200 గ్రాములు వరకు తూకం తేడా చూపిస్తుంది సదర వ్యక్తి 200 గ్రాములు వరకు సరకు కోల్పోతే ఆ వ్యక్తికి 50 రూపాయల నుండి రూ 70 రూపాయల వరకు నష్టం వస్తుంది ఇలా దుకాణదారులు వ్యాపారస్తులు కొనుగోలుదారులను నిలువు దోపిడీ చేస్తున్నా లీగల్ మెట్రాలజీ శాఖ అధికారులు పట్టించుకోవటంలేదంటే ఆ శాఖ అధికారులకు ముడుపులు ఏమాత్రం అందుతున్నాయో ఇట్టే అర్థం అయిపోతుంది. గతంలో ఇలాంటి ఫిర్యాదులు వస్తే అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేసి భారీ జరిమానాలు విధించేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితులు కానరావడంలేదు. అన్ని దుకాణాలలో కాటాలు పరిశీలించి మరమ్మత్తులు చేసి వెరిఫికేషన్ సర్టిఫికెట్ ఇవ్వాల్సి ఉంది చికెన్ కిరాణం బంగారు షాపులు వేబ్రిడ్జి ఫ్యాక్టరీలు మొదలగు వాటిలో ప్రతి ఏటా తనిఖీలు చేసి అవసరమైతే రిపేరు చేసి సర్టిఫికెట్ అందజేయాలి దీనికోసం కాటాకు ప్రత్యేక ప్రభుత్వానికి వినియోగదారుడు చలానా రూపంలో చెల్లించాలి కానీ ప్రభుత్వ చలానా చెల్లించిన తర్వాత కూడా వెరిఫికేషన్ సర్టిఫికెట్ ఇచ్చేటప్పుడు ఎంతో కొంత ముడుపులు వసూలు చేయడం ఆ శాఖ అధికారులకు పొరపాటుగా మారింది ప్రతిఏటా వ్యాపారస్తుల నుండి ఈ శాఖ అధికారులకు భారీగా ముడుపులు అందడంతో పట్టించుకునే కరువయ్యాడు.

తనిఖీకి వస్తున్నారంటే ముందస్తు సమాచారం

ఇదిలా ఉండగా తూనికల కొలతల శాఖ అధికారులు దుకాణదారుల తనిఖీలకు వస్తున్నారంటే ఆ శాఖకు సంబంధించిన అధికారులే దుకాణాదారుల యజమానులకు సమాచారం ఇస్తూ ఉండడంతో దుకాణాదారులు ముందుగా మేల్కొని షాపుకు తాళాలు వేసి పక్కకు జారుకుంటున్నారు. దీంతో మోసాలు జరుగుతున్న షాపులను అధికారులు తనిఖీలు చేయకుండా మామా అనిపిస్తున్నారు. దీంతో యజమానులు చేసే మోసాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మండలంలో తనిఖీలు నిర్వహించి మోసాలకు పాల్పడుతున్న వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని వినియోగదారులు వేడుకుంటున్నారు.

నారాయణస్వామి దేవస్థానంలో పూజలు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : జిల్లాలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీ మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో ఆదివారం నారాయణస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నారాయణస్వామికి విశిష్టవారమైన ఆదివారం కావడంతో నారాయణస్వామి దేవస్థానంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. నారాయణస్వామి దేవస్థానంలో గోపూజ, అనంతరం నారాయణస్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. నారాయణస్వామి దేవస్థానానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నారాయణస్వామి దేవస్థానం ఈఓ నర్రా నారాయణరెడ్డి, దేవస్థాన కమిటీ సభ్యులు మంచికంటి మధుసూదన్, జిలకర అంజలిదేవి, నల్లమడుగుల ఉప సర్పంచి ముడిమాల నారాయణరెడ్డి, దేవస్థాన అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎంఎంఎస్ పోటీ పరీక్ష ప్రశాంతం

విశాలాంధ్ర-చీరాల : ఆదివారం చీరాలలోని ఎన్ఆర్పీఎం పాఠశాల, ఏఆర్ఎంపాఠశాల మథర్ థెరిస్సా, జిల్లా పరిషత్ కొత్తపేట పాఠశాల, కేంద్రాలలో జరిగిన పోటీ పరీక్షలో 934 మంది విద్యార్థులకు గాను 890 మంది హాజరయ్యారని, 44 మంది గైర్హాజరు అయ్యారని అన్ని పరీక్షా కేంద్రాలను జిల్లా విద్యాశాధికారి పివిజే రామారావు,బాపట్ల ఉపవిద్యాశాఖాధికారి జి వెంకటేశ్వర్లు పరిశీలించి నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారని ఎంఈఓ నాగేశ్వరరావు తెలిపారు.

'శ్రీరామ్'లో ఉచిత వైద్యసేవలు

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోల్ రిఫ్రిజిరేటర్ అండ్ ఏసీ టెక్నీషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు ఉచితంగా వైద్య శిబిరం నిర్వహించారు. టెక్నీషియన్స్ గురువులను గుర్తు చేసుకుంటూ గౌరవించే సాంప్రదాయంలో ప్రతి సంవత్సరం ఏదో ఒక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈసారి టెక్నీషన్ కుటుంబ సభ్యులందరికీ ఉచితంగా వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో క్యాంపులు ఏర్పాటు చేయడం జరిగిందని శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ వైద్యులు డాక్టర్ చాపల వంశీకృష్ణ అన్నారు. టెక్నీషియన్స్ అందరూ చిరకాల మిత్రులని వారి యొక్క కుటుంబ సభ్యులకు ఆరోగ్యాన్ని కాపాడు కోవడంకు ఉచితంగా మందులు కూడా అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. టెక్నీషియన్ కుటుంబ సభ్యులు వైద్య సేవలు ఎప్పుడు అవసరమైన తమ దగ్గరకు వచ్చి సేవలను పొందాలని ఆయన కోరారు. స్టేట్ అసోసియేషన్ అధ్యక్షుడు మసూద్ జాని గురువు సోమా శ్రీనివాసరావు జయంతి వర్ధంతి కార్యక్రమాలు సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించేవారు అని, ఈసారి ప్రత్యేకంగా ఉచితంగా వైద్య సేవలు అందించాలని సభ్యులను కోరి ఏర్పాటు చేశామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ ఎ సి టెక్నీషియన్స్ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు మసూద్ జానీ నగర అధ్యక్షులు మీర్, సెక్రటరీ రామారావు, ట్రెజరర్ రమీజ్ జయ ప్రకాష్ కమిటీ సభ్యులు, శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ వైద్య బృందం డాక్టర్ చాపల శాంతకుమారి, డాక్టర్ విజయకుమార్ డాక్టర్ నవీన్,డాక్టర్ ధీరజ్ బాబు, డాక్టర్ ఏడుకొండలు, డాక్టర్ కుమార్ వర్మ పాల్గొన్నారు.

'అన్నా' చుట్టూ అయోమయం

- 'స్వతంత్రం'గా గెలిపిస్తారంటూ సన్నిహితుల పోస్ట్
- సంచలన నిర్ణయం తీసుకోబోతున్నారంటూ ప్రచారం
- నమ్మొద్దంటూ ఎమ్మెల్యే పేరుతో మరో పోస్ట్
- నెల్లూరు రాజకీయాల ఎఫెక్ట్
- గిద్దలూరు పాలి'ట్రిక్స్'లో టీడీపీ మైండ్ గేమ్ ?

విశాలాంధ్ర-అర్ధవీడు : వేదికలవే! వేదనా అదే! లక్ష్యం ఆ ఒక్కరే.! ఆటా పాతదే! వేటా పాతదే ! మారింది వేసిన ఎత్తులు, ఆడిన ఆట తీరు! తేలనది ఆటగాళ్లు, లేదా వేటగాళ్లు ! ఈ సారి ప్రజా బోనులో నిలిచింది మాత్రం ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు. ఇదీ గిద్దలూరు ఎమ్మెల్యే కేంద్రంగా సాగుతోన్న తాజా రాజకీయ అయోమయ పరిణామం. ఎన్నికలు ముగిసిన ఏడాది చివరి కాలం నుండి ఎమ్మెల్యే రాంబాబుపై వైసిపిలో అసమ్మతి మొదలైన విషయం తెలియనిదేమి కాదు. అసమ్మతి సెగ చెలరేగిన ప్రతి సందర్భంలో కారకులుగా స్వపక్షంలో విపక్షమా? దన్నుగా నిలుస్తున్న ప్రతిపక్షమా? అనేది స్పష్టత ఉండేది. తాజా పరిణామానికి ఆ అవకాశం లేకపోవడం విశేషం. ఇటీవల రాంబాబు అభిమాని నజీర్ అహమద్ పేరుతో ఓ పోస్ట్ సోషల్ మీడియాలో ప్రచారమైంది. స్వతంత్ర అభ్యర్థిగా రాంబాబును నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదిస్తారని చెప్పడం దాని సారాంశం. ఆ వెంటనే త్వరలో నెల్లూరు జిల్లా నేతలు ఆనం, కోటంరెడ్డి బాటలో రాంబాబు సంచలన నిర్ణయం తీసుకోబోతున్నారంటూ ఓ ఛానెల్ ప్రసారం చేసింది. సందర్భోచితంగా పరస్పర ఆధారంగా వున్న ఈ రెండు పరిణామాలు ఆయన వైపు సందేహాల దృష్టి మళ్లేలా చేశాయి. ఈ క్రమంలో సోషల్ మీడియా వేదికగా తన వారి పేరుతో చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మొదొంటూ ఎమ్మెల్యే పేరుతో మరో పోస్ట్ ప్రచారంలోకి వచ్చినా, రాంబాబు అభిమాని అహమద్ స్వయంగా ఖండించినట్లు దాఖలా లేదు. దీనితో సందేహాలు సద్దుమణగక పోగా వాటి నివృతి కోసం మరింత చర్చ ముదిరింది. నిన్న మొన్నటి వరకు రగిలిన గిద్దలూరు రాజకీయ రచ్చలో రాంబాబు వర్సెస్ స్వపక్షంలోని విపక్షమో!? లేక ప్రతిపక్షమో చర్చగా ఉండేది. అది కాస్త తన కంటిని తన వేలితో పొడుచుకున్నట్లు రాంబాబు వర్సెస్ రాంబాబుగా రభస మారి పోయింది. దీనితో నిజంగా రాంబాబు పార్టీని వీడనున్నారా? ఆయనకున్న ప్రజాభిమానం ముందు కుల వ్యతిరేకి, ప్రాధాన్యతలు ఇవ్వడంలేదనే ఫిర్యాదులు చెల్లవని అసమ్మతి వాదులే ఆ పోస్టులు సృష్టించి అధిష్టానం దృష్టిలో రాంబాబును పలుచన చేయదలిచారా? రాంబాబును నియోజకవర్గంలో ఎదురుకోలేమని విపక్ష అధిష్టానం గుర్తించిందా ! అందువల్ల నిందా ఆయనదే ! నిందితుడు ఆయనే ! నివృతి చేసుకోవాల్సింది ఆయనే అనేలా మైండ్ గేమ్ కు తెరలేపిందా!? తన ఆయువు పట్టు అయినా అనుమానం, అప నమ్మకం, అవిశ్వాసం వంటి వ్యక్తిత్వ హనన ప్రచార అస్త్రాలను విపక్షాల అధిష్టానమే సంధించిందా ? ఇలాంటి అనైతిక పొగ బెట్టడం ద్వారా రాంబాబును వైసిపి నుండి లాగేయాలని ఎత్తులు ఎత్తిందా? వంటి ప్రశ్నలు, మరెన్నో కోణాలు ఎమ్మెల్యేను చుట్టు ముట్టాయి.

ఘనంగా ప్రతిభ విద్యాసంస్థల వార్షికోత్సవం

విశాలాంధ్ర-ఒంగోలు : శ్రీ ప్రతిభ జూనియర్ కళాశాల 41వ, శ్రీ గురుదత్త ఉన్నత పాఠశాల 16వ వార్షికోత్సవ వేడుకలు ఒంగోలు నగర పరిధిలోని పేర్నమిట్ట క్యాంపస్ నందు ఆదివారము ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పి.వి.యల్ రాజు (ప్రముఖ విద్యావేత్త), గుర్రం రవికుమార్ (వ్యక్తిగత వికాసం శిక్షకులు), శ్రీ ప్రతిభ విద్యాసంస్థల అధినేత నల్లూరి వెంకటేశ్వర్లు హాజరైనారు. ఈ సందర్భముగా వారు తల్లిదండ్రుల కష్టాన్ని దృష్టిలో వుంచుకొని మంచిగా చదువుకోని కాలేజికి మరియు మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలిని రాజు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించినారు. రవికుమార్ మాట్లాడుతు ఎన్నో లక్షల మంది విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు కారణమైనటువంటి సంస్థ శ్రీ ప్రతిభ విద్యా సంస్థలకు 41వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపినారు. శ్రీ ప్రతిభ విద్యాసంస్థల అధినేత శ్రీ నల్లూరి వెంకటేశ్వర్లుగారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లక్ష్యాలను నిర్దేశించుకోవాలి అన్నారు. నిర్దేశించుకొన్న లక్ష్యాలను సాధించుకొనుటకు ప్రణాళికా బద్ధంగా క్రమశిక్షణతో చదవాలన్నారు అప్పుడు విజయాలు, ర్యాంకులు వారి పాదాక్రాంతము అవుతాయన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఆలోచనలకు అనుగుణంగా కళాశాలలో విద్యాభోధన జరుగుతున్నది అని అన్నారు. అందువల్లే ఇంటర్మీడియట్ మరియు పదవ తరగతిలో రాష్ట్రస్థాయిలో మార్కులు మరియు ర్యాంకులు శ్రీ ప్రతిభ, శ్రీ గురుదత్త విద్యాసంస్థల వసుమవుతున్నాయి అని అన్నారు. అనుభవము కలిగిన ఉత్తమ ఉపాధ్యాయ బృందం తమ కళాశాల మరియు పాఠశాలలో వున్నారు. నూతనంగా వస్తున్న టెక్నాలజీకి అనుగుణంగా విద్యాభోదన కొనసాగిస్తూ విద్యార్థులను ఎప్పటికప్పుడు అప్ గ్రేడ్ చేస్తున్నాము అని అన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు తక్కువ ఫీజుతో కార్పోరేట్ స్థాయికి మించిన విద్యను అందిస్తున్న సంస్థలు శ్రీ ప్రతిభ మరియు శ్రీ గురుదత్త అని అన్నారు. విద్యా సంస్థ కల్పించిన సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగము చేసుకొని ఉత్తమ ర్యాంకులు తెచ్చుకొని తల్లిదండ్రుల కలలను నేరవేర్చాలన్నారు. ఇప్పటి నుండి ప్రణాళికా బద్ధంగా చదివి రానున్న పరీక్షలను విజయవంత ముగా ఎదుర్కోవాలన్నారు. విద్యార్థినీ విద్యార్థుల సాంప్రదాయ, జానపద, వెస్ట్రన్ గీతాలకు ప్రదర్శించి నృత్యాల సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల వైస్ చైర్మన్ నల్లూరి సీతారామాంజనేయులు, సి.ఇ.ఓ నల్లూరి జయప్రకాశరాయణ, పలేటి తిరుపతయ్య, పాలడుగు నాగరాజు, శ్రీ గురుదత్త ప్రధానోపాధ్యాయులు, కళాశాల ప్రిన్సిపాల్ ఎ. గోపినాథ్, యం. రమేష్, అధ్యాపక ఆధ్యాపకేత సిబ్బంది పర్యవేక్షించారు.

విద్యోన్నతి స్క్రీనింగ్ స్కాలర్ షిప్ పరీక్ష

విశాలాంధ్ర-జెపంగులూరు : గంగవరం విద్యోన్నతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆబ్జెక్టివ్ స్క్రీనింగ్ టెస్ట్ పరీక్ష, మండల కేంద్రమైన పంగులూరులో జరిగింది. ఈ పరీక్ష మాజీ సర్పంచ్ దూళిపాళ్ల వెంకటేశ్వర్లు, రిటైర్డ్ హెచ్ఎం బోడెంపూడి రామ్మూర్తి జ్ఞాపకార్థం నిర్వహించినట్లు ఫౌండేషన్ నిర్వాహకులు నారాయణ తెలిపారు. ఈ పరీక్షను పంగులూరు హైస్కూల్లో మరియు ఇంకొల్లు బాలికల హైస్కూల్లో, అద్దంకి బాలుర హై స్కూల్‌లో నిర్వహించామని తెలిపారు. ఈ పరీక్షకు మొత్తం 333 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని, అందులో 316 మంది విద్యార్థులు పరీక్ష హాజరయ్యారని తెలిపారు. మండల వారీగా ర్యాంక్ సాధించిన మొదటి 15 మంది విద్యార్థులకు, మండలానికి ఐదు మంది చొప్పున 3 మండలాలకు కలిపి 15 మంది విద్యార్థులకు, ఒక్కొక్కరికి సంవత్సరానికి 10,000 రూపాయలను, రెండు సంవత్సరాలు స్కాలర్షిప్ గా అందిస్తామని తెలిపారు. 15 మంది విద్యార్థులకు ఇంటర్ లేదా సత్సమానమైన కోర్సులలో చేరిన వారికి, ఒక్కో సంవత్సరానికి 10, 000 రూపాయాల చొప్పున, రెండు సంవత్సరాలకి 20,000 రూపాయలు అందిస్తామని తెలిపారు. 15 మందికి విద్యార్థులకు రెండు సంవత్సరాలకి మొత్తం మూడు లక్షల రూపాయలు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను మెరుగైన విద్యార్థులుగా తీర్చిదిద్దడానికి స్కాలర్షిప్లు ఇస్తున్నట్టు తెలిపారు. పంగులూరు హైస్కూల్లో జరిగిన పరీక్షలో పంగులూరు నుంచి 15 మంది, ముప్పవరం నుంచి 9 మంది, అలవలపాడు నుంచి 14 మంది, బూదవాడ నుంచి 20 మంది, చందలూరు నుంచి 21 మంది విద్యార్థులు హాజరయ్యారు.

ఘనంగా రుద్రాభిషేకం

విశాలాంధ్ర - బల్లికురవ : మండలంలోని కొండాయపాలెం గ్రామంలో వెంచేసిఉన్న గంగా పార్వతీ సమేత మల్లేశ్వర స్వామికి ఆదివారం మాఘ పౌర్ణమి సందర్భంగా ఘనంగా రుద్రాభిషేక కార్యక్రమం నిర్వహించారు. ఆలయ పాలక మండలి ఆధ్వర్యంలో హిమాలయ నాగ సాధువుల సాంప్రదాయ ప్రకారం జ్ఞాన ప్రసన్న గిరి స్వామి శిష్య బృందంచే ఈ రుద్రాభిషేకం కార్యక్రమం కన్నుల పండుగగా నిర్వహించారు. మూడు అడుగుల మట్టి శివలింగానికి పంచాక్షరి మంత్రం పారాయణం కొనసాగుతుండగా, హర హర మహాదేవ శంభో శంకర అంటూ భక్తుల నోటి నుండి జాలవారుతుండగా, మహా రుద్రాభిషేకం నయనానందకరంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం నుండి వేద పండితులు స్వర్ణ దీపక్ శర్మ ఆధ్వర్యంలో ఇంకొల్లు సుధీర్ శర్మ,కారంచేటి శ్రీనివాస్ శర్మ,సతీష్ శర్మ,వల్లినాద్ శర్మలు గంగా పార్వతీ సమేత మల్లేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం 1108 ఏకశిలా పాలరాయి శివలింగాలకు పాలాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రుద్రాభిషేకం,అన్నదాన కార్య క్రమాల్లో తమ వంతు భూమికను పోషించారు.చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహా రుద్రాభిషేకాన్ని కనులారా తిలకించారు.

ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద మహిళ నివాసం

విశాలాంధ్ర-జెపంగులూరు : భాష రాదు, ఎవరితో మాట్లాడదు, ఎక్కడి నుంచి వచ్చిందో తెలియదు, ఎందుకు వచ్చిందో తెలియదు. 45 సంవత్సరాల వయసు గల ఒక మహిళ, గత కొన్ని రోజులుగా మండలంలోని భగవాన్ రాజుపాలెం లో గల ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద ఉంటుంది. ఆమె ఎవరితోనూ మాట్లాడదు. ఎవరిని పలకరించదు. ఆకలేస్తే మాత్రం ఏదో ఒక ఇంటికి వెళ్లి చేయి చాపుతుంది. అన్నం తిని మళ్లీ ఫ్లై ఓవర్ దగ్గరికి వచ్చి పడుకుంటుంది. పేరు చెప్పమన్నా, ఊరు చెప్పమన్నా, అర్థం కాలేదో, మాటరాదో తెలియదు. ఇక్కడికి వచ్చిన రోజు నుండి ఒకే పంజాబీ డ్రెస్‌లో ఉంటుంది. ఇంకా ఆమెకు కట్టుకునేందుకు బట్టలు లేవు. పడుకునేందుకు ఒక దుప్పటి, రెండు మంచినీళ్ల బాటిల్లు తప్ప మరేమీ ఆమె దగ్గర లేవు. ఆమెను ఎవరైనా మాట్లాడించాలన్న ఫలితం కనబడటం లేదు. ఎవరో లారీ డ్రైవర్‌లు ఆమెపై అఘాయిత్యం చేసి, ఇక్కడ వదిలి వెళ్లి ఉంటారని స్థానికులు భావిస్తున్నారు. ఆమె చేతికి కత్తి గాయం ఉండటంతో స్థానికంగా ఉన్న ఒక వ్యక్తి ఆమెకు ఆర్ఎంపీ దగ్గర వైద్యం చేయించాడు. రాత్రి సమయాల్లో చలికి వణుకుతూ, దోమలతో బాధపడుతున్న ఆమెను ఒక రాత్రి, ఒక వ్యక్తి మద్యం తాగి వచ్చి ఆమెను బలాత్కారం చేయబోగా, అరవటంతో కొంతమంది చేరి ఆమెను ఆ రాత్రి ఒక ఇంట్లో పడుకోబెట్టుకున్నట్లు తెలిసింది. చేతిలో చిల్లిగవ్వలేక, భాష రాక, నా అనే వాళ్ళ లేక, ఎక్కడికి వెళ్ళలేక బ్రిడ్జి కింద ఉన్న ఈ మహిళను అధికారులు పరిశీలించి ఆమెను స్వగ్రామానికి చేర్చాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు.

నీతివంతమైన పాలన అందించటమే లక్ష్యం: కోట రహీంరెడ్డి

విశాలాంధ్ర - బాపట్ల : ప్రజలకు నీతివంతమైన పాలన అందించాలనే లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చానని కోట రహీంరెడ్డి తెలిపారు. కర్లపాలెం మండలం నాగరాజుపాలెం, పిట్టలవాని పాలెం మండలం కప్పలవారిపాలెం గ్రామల్లో ఆదివారం ఇంటింటికి మీ రహీంరెడ్డి అనే కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర నిర్వహించి ప్రతి ఇంటి సభ్యులను పలకరించారు. తన స్వంత నియోజ కవర్గంలో కుట్రలతో కూడిన రాజకీయాలు జరు గుతున్నాయని రాజకీయ స్వార్థం కోసం గ్రామాల్లో చిచ్చులు పెడుతూ అన్నదమ్ముల్లా కలిసి ఉండే గ్రామాల్లో విష సంస్కృతి తెచ్చారని తెలిపారు. ఉన్నత చదువు చదువుకుని ఉద్యోగం చేస్తూ నా కుటుంబాన్ని మంచిగా పోషించుకునే స్థోమత నాకు ఉన్నా నా నియో జకవర్గ ప్రజలకు జరుగుతున్న అన్యాయం చూడలేక ప్రజలను చైతన్యం చేయటానికి ప్రజలే పాల కులు అనే నినాదంతో పాదయాత్ర చేస్తున్నానన్నారు. ప్రతి కుటుంబ సభ్యులు నన్ను ఆదరించాలని రానున్న ఎన్నికల్లో మీ కుటుంబ సభ్యునికిగా బాపట్ల ఎమ్మెల్యేగా తప్పక పోటీచేస్తున్నానని తెలిపారు. గెలుపు ఓటములతో సంబంధం లేకుండా మీతోనే నా జీవితాంతం ఉండి మీ సమస్యలకు నేను ఎదురుంటానని భరోసా ఇచ్చారు. పాదయాత్రకు వచ్చిన రహీంరెడ్డికి గ్రామస్థులు పూలతో ఘన స్వాగతం పలికారు. పలువురు పెద్దలు, మహిళలు స్వాగతించారు. ఆయా గ్రామ దేవాలయాల్లో తొలుత ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పేదలకు నిత్యావసరాలు పంపిణీ

విశాలాంధ్ర-చీరాల : బాపట్ల, ప్రకాశంజిల్లా ఎస్పీలు వకుల్ జిందాల్, మల్లిక గర్గ్‌లు శాంతి భద్రతలలో రాష్ట్రంలోనే రెండు జిల్లాలను మొదటి స్థానంలో నిలుపుతున్నందుకు అభినందనలు తెలుపుతున్నామని భవిష్యత్‌లో వారిరువురు ఉన్నత స్థాయిలో ఉండాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నామని తేళ్ల రాంబాబు అన్నారు. ఆదివారం బాపట్ల, ప్రకాశం జిల్లా ఎస్పీల ఆశీస్సులతో ఇపురుపాలెం కాలువ కట్ట మీద పేదలైన యనాది కుటుంబాలకు బియ్యం కూరగాయలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.